క్లుప్తంగా

రేపు మండల సర్వసభ్య సమావేశం

కురిచేడు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశపు హాలులో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ సతీష్ బాబు తెలిపారు. సమావేశానికి అన్ని శాఖల అధికారులు తగు సమాచారంతో హాజరు కావాలని ఆయన కోరారు. ఎంపీటీసీలు, జెడ్పీటీసీ, సర్పంచ్‌లు, కో ఆప్షన్ సభ్యులు హాజరు కావాలని ఆయన సూచించారు.

వరిగడ్డి ట్రాక్టర్ బోల్తా



గడ్డిని పక్కకు తీస్తున్న జేసీబీ

తాళ్లూరు: వరిగడ్డి టాక్టర్ బోల్తా కొట్టిన సంఘటన మండలంలోని రామభద్రాపురం సమీపంలో మంగళవారం రాత్రి జరిగింది. స్థానికుల కథనం ప్రకారం.. తూర్పు గంగవరం గ్రామానికి చెందిన లొల్లి అనే రైతు నాగబొట్లపాలెం రైతు వద్ద వరిగడ్డి కొని తమ స్వగ్రామానికి ట్రాక్టర్‌లో తీసుకెళ్తుండగా ప్రమాదం జరిగింది. రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో రెండు గంటల వరకు వాహనదారులకు అంతరాయం కలిగింది. జేసీబీ సాయంతో ట్రాక్టర్ లేపి గడ్డిని సరి చేశారు. ఈ సంఘటనలో ఎవరికీ ఎటువంటి ప్రమాదం జరగక పోవడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

అదనపు లోడ్‌ను సద్వినియోగం చేసుకోవాలి



వివరాలు వెల్లడిస్తున్న శ్రీనివాసరావు

దర్శి: గృహ వినియోగదారులకు కేటాయించిన 50 శాతం రాయితీతో స్వచ్ఛంద అదనపు లోడ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఈఈ పి.శ్రీనివాసులు కోరారు. స్థానిక ఈఈ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మార్చి ఒకటో తేదీ నుంచి జూన్ 30వ తేదీ వరకు రాయితీ పథకం అమలులో ఉంటుందని చెప్పారు. గృహ వినియోగదారులు పెరిగిన వినియోగానికి అనుగుణంగా ప్రస్తుతం కనెక్ట్ చేసిన లోడు ప్రకారం క్రమబద్ధీకరించుకోవాల్సి ఉంటుందన్నారు. ఈ విషయంలో తగిన అవగాహన లేక వినియోగదారులు జరిమానాలు చెల్లించాల్సి వస్తోందని చెప్పారు. దశాబ్దాల లోడును ప్రస్తుతం కనెక్ట్ చేసిన లోడు ప్రకారం వాలంటరీ అడిషనల్ లోడ్ స్కీమ్ ఫర్ డొమెస్టిక్ కస్టమర్స్ ప్రకారం 50 శాతం రాయితీతో అదనపు లోడ్‌ను వినియోగదారులే స్వచ్ఛందంగా ముందుకు వచ్చి డెవలప్‌మెంట్‌లో చార్జీలో 50 శాతం రాయితీ పొందొచ్చని తెలిపారు. పూర్తి వివరాలకు దగ్గరలోని ఎలక్ట్రికల్ రెవెన్యూ ఆఫీసు (ఈఆర్‌ఓ)లో సంప్రదించాలని ఈఈ శ్రీనివాసులు కోరారు.

ఆటో బోల్తా.. వ్యక్తికి గాయాలు



ప్రమాదానికి గురైన ఆటో

దర్శి: మోటారు సైకిల్ తప్పించబోయి ఆటో బోల్తా పడి వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన పట్టణంలోని అద్దంకి రోడ్డులో బుధవారం జరిగింది. వివరాలు..అద్దంకి రోడ్డులో ఎదురుగా వస్తున్న మోటారు సైకిల్ అదుపుతప్పి పుచ్చకాయల లోడ్‌తో వెళ్తున్న ప్యాసింజర్ ఆటో పైకి వచ్చింది. ఆటో డ్రైవర్ మోటారు సైకిల్‌ను తప్పించే క్రమంలో పక్కకు తిప్పడంతో అదుపు తప్పి బోల్తా పడింది. మోటారు సైకిల్‌పై వ్యక్తి కిందపడి గాయపడ్డాడు. క్షతగాత్రుడిని దర్శి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆటో ముందు భాగం దెబ్బతింది.



దర్శి: వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న ఆ పార్టీ నాయకులు



పెద్దదోర్నాల: వైఎస్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



వై.పాలెం: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు

వాడవాడలా వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం

దర్శి: నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం వాడవాడలా నిర్వహించారు. వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు దర్శి పట్టణంలోని నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో కేక్ కట్ చేసి పార్టీ జెండా ఆవిష్కరించారు. పార్టీ మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి, పట్టణ అధ్యక్షుడు ముత్తినీడి సాంబయ్యలు జెండా ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. వెంకటరెడ్డి, సాంబయ్య మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ ఐదేళ్ల పాలన ఆనాటి రాజన్న పాలనకు మించి ఉందన్నారు. పేదలందరికీ సంక్షేమం, కార్పొరేట్ స్థాయి విద్య అందిందని చెప్పారు. రాష్ట్రంలో రైతులకు అండగా ఉన్న పార్టీ ఒక్క వైఎస్సార్ సీపీనేనని చెప్పారు. విద్యార్థులకు అమ్మవడి, ఆసరా, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి నవరత్నాలు పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయాయన్నారు. జిల్లా ఉపాధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కేవీ రెడ్డి, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, కౌన్సిలర్‌లు ఆవుల జ్యోతి, మేడం మోహన్‌రెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, సొసైటీ మాజీ అధ్యక్షుడు వేమిరెడ్డి చెన్నారెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, నాయకులు కుందురు నరసింహారెడ్డి, కొడవటి జాన్, గర్నెపూడి సామ్యేల్, దామెర్ల రామ్మోహన్, పాణెం మజ్జువలి, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాళ్లూరు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం మండల కన్వీనర్ తూము సుబ్బారెడ్డి అధ్యక్షతన మండల కేంద్రం తాళ్లూరులో బుధవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి గజ మాల వేసి పార్టీ జెండాను ఎగురవేశారు. కేక్ కట్ చేసి పంచారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పిలుపు మేరకు ఒంగోలులో నిర్వహించిన యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి 20 వాహనాల్లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూము సుబ్బారెడ్డి, మాజీ ఎంపీపీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి పోశం మధుసూదన్‌రెడ్డి, ఐవీ సుబ్బారెడ్డి, మాజీ జెడ్పీటీసీ లోకిరెడ్డి వెంకటేశ్వర్లురెడ్డి, కో ఆప్షన్ కరిముల్లా, బొద్దికూరపాడు ఉప సర్పంచ్ పులి ప్రసాద్‌రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు పూనూరి దేవదానం, కటకంశెట్టి శ్రీనివాసరావు, గువ్వల శ్రీనివాస్‌రెడ్డి, కొర్రపాటి విష్ణు, మాజీ సర్పంచ్ అంజిరెడ్డి, సంగు కొండారెడ్డి, గుజ్జుల వెంకటేశ్వరరెడ్డి (గోల్డీ), కైపు అశోక్‌రెడ్డి, బొమ్మిరెడ్డి సుబ్బారెడ్డి, నారాయణరెడ్డి, కోట మన్నేరెడ్డి, భీమనేని సుబ్బారావు, పూర్ణ చంద్రయ్య, వెంకట్రావు, నాగేశ్వరరావు, పున్నయ్య, ఏడుకొండలు పాల్గొన్నారు.



తాళ్లూరు: కేక్ కట్ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

దొనకొండ: వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘనంగా జరుపుకున్నారు. మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించి కేకు కట్ చేశారు. విచ్చేసిన వారికి స్వీట్లు పంపిణీ చేశారు. కృష్ణారెడ్డి అన్నదానం చేశారు. నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, జిల్లా యాక్టివ్ సెక్రటరీ బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, భీమిని వెంకటేశ్వర్లు, పులిమి శివ, ఇండ్ల శ్రీనివాసరావు, గుంటు పోలయ్య, కె.ప్రసాద్, తమ్మనేని సుబ్బారెడ్డి, కసిబిసి నాగరాజు, గొంగటి పోలిరెడ్డి, వీరాచారి, నాగేశ్వరరావు, కొండలరావు, రామగిరి హుస్సేన్, తాల్లూరి నగేష్, రహమత్‌బేగ్, వడ్లమూడి బుజ్జి, పిక్కిలి అంకయ్య, ఎగ్గోని కృష్ణారెడ్డి, కందుల వెంకటేశ్వరరెడ్డి, డి.ఇస్మాయేల్, ముడమంచు చిన్న ముసలయ్య, చింతగుంట్ల నాగరాజు, గుడిపాటి నాసరయ్య పాల్గొన్నారు.

కురిచేడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య ఆధ్వర్యంలో పార్టీ జెండాను బస్టాండ్ సెంటర్‌లో ఆవిష్కరించారు. ప్రతి ఒక్కరూ కష్టపడి పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సుబ్బయ్య కోరారు. జెడ్పీటీసీ నుసుం వెంకట నాగిరెడ్డి, సర్పంచ్ కేసనపల్లి కృష్ణయ్య, ఎంపీటీసీ బుల్లం వెంకట నర్సయ్య, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి గోగులముడి లింగారెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ నిమ్మకాయల రాజయ్య, పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షుడు మేరువ సుబ్బారెడ్డి, నాయకులు మేరువ పిచ్చిరెడ్డి, తేలుకుట్ల శ్రీనివాస రెడ్డి, గుంటక నాసరరెడ్డి, ఊట్ల వెంకటేశ్వర్లు, అంకె కృష్ణ, వెంకటేశ్వర్లు, ఎన్వీ నాగిరెడ్డి, కొలూరి నరసింహ, పోలెబోయిన పెద్ద పెద్దయ్య, షేక్ మస్తాన్‌వలి, మాజీ జెడ్పీటీసీ వరికూటి వెంకటేశ్వర్లు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కండె గంగయ్య, కోలా సంతోష్ కుమార్, ముఠ్వా శ్రీనివాసరావు, బట్టు ఆంజనేయులు, షేక్ హుస్సేన్, మారెళ్ల రామాంజి, గుంటక సుబ్బారెడ్డి, గంగయ్య పాల్గొన్నారు.



కురిచేడు: జెండాను ఆవిష్కరిస్తున్న మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య

పెద్దారవీడు: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండలంలో దేవరాజుగట్టులో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు. పార్టీ ఏర్పడి 14 ఏళ్లు పూర్తి చేసుకొని 15వ సంవత్సరంలోకి అడుగు పెట్టిందని నాయకులు పేర్కొన్నారు. ఒంగోలులో నిర్వహించే యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి వాహనాల్లో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి ఏలూరి వెంకటనారాయణ రెడ్డి, సోషల్ మీడియా జిల్లా అధ్యక్షుడు వెన్నా శివ కృష్ణారెడ్డి, వికలాంగుల నియోజకవర్గ అధ్యక్షుడు గుర్రం ముత్యాలయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ బుజ్జీ, సర్పంచ్‌లు గుడ్డెపోగు రమేష్, నాయకులు తోకల ఆవులయ్య, దుద్దెల వెంకటరెడ్డి, కంచర్ల కేశయ్య, గుండారెడ్డి వెంకటేశ్వరరెడ్డి, బట్టగిరి రమణారెడ్డి, వేశపోగు ప్రసాద్, మెట్టు భాస్కరరెడ్డి, బత్తుల కాశయ్య, మూల సత్యంరెడ్డి పాల్గొన్నారు.

యర్రగొండపాలెం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరిపారు. ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఏకుల ముసలారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా పార్టీ జెండాను ఆవిష్కరించి వైఎస్సార్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఆ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఒంగోలు తరలి వెళ్లారు. కార్యక్రమంలో ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీలు చేదూరి విజయ భాస్కర్, వాగ్యానాయక్, ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఉడుముల శ్రీనివాసరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, కార్యదర్శులు కె.ఓబులరెడ్డి, ఎస్.ప్రసాద్, ఎస్.సుందరరాజు, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, ఆదిత్య విద్యా సంస్థల అధినేత సూరె రమేష్, జెడ్పీ కో ఆప్షన్ సభ్యుడు సయ్యద్ షాబీర్ బాషా, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఉమామహేశ్వరరెడ్డి, చెంగల్ నాగయ్య, షేక్ వలి, వై.వెంకటేశ్వరరెడ్డి, పబ్బిశెట్టి శ్రీనివాస్, కర్నాటి వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య, టి.రాంబాబు పాల్గొన్నారు.

పుల్లలచెరువు: వైఎస్సార్ సీపీతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమని జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ జానకి రఘు అన్నారు. వైఎస్సార్ సీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం మండల కార్యకర్తలు, అభిమానుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండాను ఆవిస్కరించి ఆయన మాట్లాడుతూ ప్రజల ఆకాంక్షల మేరకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీని స్థాపించారని, పేద, బడుగు, బలహీన వర్గాల వారి సంక్షేమం కోసం పార్టీ పనిచేస్తోందన్నారు. రాష్ట్రంలో గత పరిపాలనలో జగనన్న అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా చేశారని, ఆయన ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. ఎంపీటీసీ రాములు, మండల మహిళా బీసీ అధ్యక్షురాలు రమణమ్మ, యూత్ నాయకుడు కె.దినేష్ యాదవ్, మైనారటీ నాయకులు యూసఫ్ ఖాన్, ఖాసిం వలి, వెంకటేశ్వర్లు, గురువయ్య, మహేష్‌రెడ్డి పాల్గొన్నారు.

పెద్దదోర్నాల: ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరికీ అందించిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహనరెడ్డిదేనని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ గంటా వెంకట రమణారెడ్డి అన్నారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని నటరాజ్ సెంటర్‌లో వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. నటరాజ్ సెంటర్‌లో ఉన్న వైఎస్ రాజశేఖరరెడ్డి కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు. వేడుకల్లో లాలూనాయక్, గుమ్మా యల్లేష్, దూదేకుల రసూల్, జోగి వెంకట నారాయణ, యక్కంటి వెంకటేశ్వరరెడ్డి, యక్కంటి మల్లారెడ్డి, యక్కంటి లింగారెడ్డి, అల్లు రాంభూపాల్‌రెడ్డి, మొద్దు తిరుపతిరావు, షెక్షావలి, దర్శనం నాగయ్య, వెంకటరెడ్డి, గూండారెడ్డి రమణారెడ్డి, దూదేకుల ఖాసింపీరా, మాండ్ల వెంకటేశ్వర్లు, వెంకట్రామయ్య, పల్లా మల్లికార్జున పాల్గొన్నారు. అనంతరం జిల్లా కేంద్రంలో జరిగే యువత పోరు కార్యక్రమానికి మండలం నుంచి 10 వాహనాల్లో కార్యకర్తలు తరలి వెళ్లారు.

త్రిపురాంతకంలో..

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఒంగోలులో జరిగే యువత పోరుకు నాయకులు, కార్యకర్తలు బయల్దేరి వెళ్లారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు ఎస్.పోలిరెడ్డి, మాజీ ఎంపీపీ ఎ.ఆంజనేయరెడ్డి, ఎంపీటీసీలు సుబ్బారావు, శారా ట్రస్ట్ బోర్డ్ మాజీ చైర్మన్ మల్లికార్జున్, సర్పంచ్‌లు రంగబాబు, వెంకటేశ్వర్లు, గురవయ్య, గాలయ్య, బాబూరావు, సుబ్రహ్మణ్యం, మోహన్‌దాస్ పాల్గొన్నారు.



పెద్దారవీడు: దేవరాజుగట్టులో వైఎస్సార్‌కు నివాళులర్పిస్తున్న నాయకులు



పుల్లలచెరువు: మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు



దొనకొండ: వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు

ఒంగోలు తరలి వెళ్లిన వైఎస్సార్ సీపీ నేతలు

దర్శి: జిల్లా కేంద్రం ఒంగోలు కలెక్టర్ కార్యాలయంలో బుధవారం జరిగిన యువత పోరు కార్యక్రమానికి వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం నుంచి ఆ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. దర్శి మండల కన్వీనర్ వెన్నపూస వెంకటరెడ్డి ఆధ్వర్యంలో, ముండ్లమూరు మండలం నుంచి మండల కన్వీనర్ చింతా శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు భారీగా వాహనాల్లో తరలి వెళ్లారు.

దర్శి మండలం నుంచి పట్టణ అధ్యక్షుడు ముత్తినీడి సాంబయ్య, వైస్ ఎంపీపీ సోము దుర్గారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కేవీ రెడ్డి, ట్రేడ్ యూనియన్ నియోజకవర్గ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి లక్ష్మీరెడ్డి, మాజీ స్టేట్ విద్యార్థి విభాగం కార్యదర్శి దుగ్గిరెడ్డి నారాయణరెడ్డి, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు ఇరుగుల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు కేసరి రాంభూపాల్‌రెడ్డి, కౌన్సిలర్‌లు మేడం మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ ఇత్తడి దేవదానం, మజ్జువలి, ముండ్లమూరు మండలం నుంచి రైతు సంఘ అధ్యక్షుడు బంకా నాగిరెడ్డి, మహిళా సంఘ రాష్ట్ర కార్యదర్శి మేడికొండ జయంతి, జిల్లా జనరల్ సెక్రటరీ సూది దేవర అంజయ్య తరలి వెళ్లిన వారిలో ఉన్నారు.

దొనకొండ: దర్శి ఎమ్మెల్యే, ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆదేశాల మేరకు మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో సుమారు 200 మంది బుధవారం ఒంగోలులో యువత పోరుకు బయల్దేరి వెళ్లారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చి వాగ్దానాలు మరిచి విద్యార్థులకు రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు మొండిచేయి చూపించిందన్నారు.

ఈ సందర్భంగా యువత పోరు బాటకు ఒంగోలు బయల్దేరినట్లు తెలిపారు. భీమిని వెంకటేశ్వర్లు, జిల్లా యాక్టివ్ సెక్రటరీ బత్తుల వెంకట సుబ్బయ్య యాదవ్, నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ కాలూరి రమణయ్య, రామగిరి హుస్సేన్, కసిబిసి నాగరాజు, మాజీ జెడ్పీటీసీ గుంటు జాకోబు, ఇండ్ల శ్రీనివాసరావు, పులిమి శివ, పిక్కిలి అంకయ్య, గొంగటి పోలిరెడ్డి, వీరాచారి, వెర్రి అంజిరెడ్డి, డి.ఇస్మాయిల్, చింతగుంట్ల నాగరాజు, నాగేశ్వరరావు, దగ్గుల వెంకటేశ్వరరెడ్డి, కొండలరావు పాల్గొన్నారు.



దొనకొండ నుంచి ఒంగోలు బయల్దేరిన వైఎస్సార్ సీపీ నాయకులు

నిర్వాసితుల గోడు ప్రభుత్వానికి పట్టదా?

పెద్దారవీడు: పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు ముంపు గ్రామాల నిర్వాసితుల గోడు పట్టించుకోవడం లేదని సీపీఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్కే మాబు మండిపడ్డారు. సీపీఎం నాయకులు బుధవారం సుంకేసుల నిర్వాసితుల సమస్యలు స్వయంగా తెలుసుకున్నారు. నిర్వాసితులు మాట్లాడుతూ గ్రామంలో మౌలిక సౌకర్యాలు కల్పించాలని, సంక్షేమ పథకాలు వర్తించేలా ప్రభుత్వానికి పలుమార్లు విన్నవించిన సందర్భాలు ఉన్నాయని, ముంపు గ్రామమని, మౌలిక సౌకర్యాలు కల్పించడం కుదరదని అధికారులు చెబుతున్నారని స్థానికులు నాయకుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెలిగొండ పరివాహక ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం, పశ్చిమ ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులు తీవ్రమైన ఈతి బాధలతో జీవనం వెల్లడిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం సమస్యలను పరిష్కరించి మౌలిక సౌకర్యాలు కల్పించకుండా అశ్రద్ధ చేయడంతో నిర్వాసితులు మగ్గిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 20 ఏళ్లగా నిర్వాసితుల గ్రామాల్లో తాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, మురుగు కాలువలు, తదితర సౌకర్యాలు కల్పించడంపై తీవ్రమైన నిర్లక్ష్యం నెలకొందని చెప్పారు. ప్రభుత్వం నుంచి పంట రుణాలు, రైతు భరోసా, పొదుపు మహిళలకు డ్వాక్రా రుణాలు, తదితర సంక్షేమ పథకాలు వర్తించడం లేదన్నారు. ప్రభుత్వం స్పందించి నిర్వాసితులకు ఆర్అండ్ఆర్ ప్యాకేజి చెల్లించి సమస్యలు పరిష్కరించాలని, పునరావస కాలనీల్లో నివాస గృహాలను నిర్మించి మౌలిక సౌకర్యాలను అభివృద్ధి చేయాలని కోరారు. మాబు వెంట జిల్లా కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య, కార్యవర్గ సభ్యులు పాపిరెడ్డి, కాశిరెడ్డి ఉన్నారు.



ప్రజలతో మాట్లాడుతున్న మాబు

హౌసింగ్ లబ్ధిదారులకు అదనపు సాయం

కురిచేడు: మండలంలో ఇళ్లు నిర్మించుకునే వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం చేయనున్నట్లు హౌసింగ్ ఏఈ మనోహర్ తెలిపారు. మొత్తం 358 మంది లబ్ధిదారులకు అదనపు ఆర్థిక సాయం అందుతుందని చెప్పారు. ఎస్సీలు 199 మందికి రూ.50 వేలు చొప్పున, ఎస్టీలు 52 మందికి రూ.75 వేలు చొప్పున, బీసీలు 107 మందికి రూ.50 వేలు చొప్పున అదనపు ఆర్థిక సాయం అందనున్నట్లు ఏఈ మనోహర్ వివరించారు.

నీటి ట్యాంకును పడగొడతామనడం ఎంత వరకు సబబు?

- పంచాయతీ అధికారులను ప్రశ్నిస్తున్న కడపరాజుపల్లె గ్రామస్తులు

పెద్దదోర్నాల: ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు చందాలు వేసుకుని స్వయంగా నిర్మించుకున్న నీటి ట్యాంకును తొలగించాలనుకోవడం ఎంత వరకు సబబని కడపరాజుపల్లె గ్రామస్తులు పంచాయితీ అధికారులను ప్రశ్నిస్తున్నారు. కడపరాజుపల్లెలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సమీపంలో ఏర్పాటు చేసుకున్న నీటి ట్యాంకును వెంటనే తొలగించాలని, లేని పక్షంలో తామే తొలగిస్తామని పంచాయతీ అధికారులు బుధవారం నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో గ్రామస్తులు స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండు వేసవి దృష్ట్యా గ్రామంలోని తామంతా చందాలు వేసుకుని నీటి ట్యాంకును నిర్మించుకున్నామని, కొందరి చెప్పుడు మాటలు విని పంచాయతీ అధికారులు దాన్ని పడగొడతామని నోటీసులు ఇవ్వటం అన్యాయమన్నారు. గ్రామస్తులకు ఉపయోగపడే ట్యాంకును కూల్చే ప్రతిపాదనను ఇప్పటికైనా విరమించుకుకోవాలని, ప్రజలకు కనీస అవసరాలైన నీటి విషయంలో పంచాయతీ అధికారులు సంయమనం పాటించాలని కోరుతున్నారు.

వృద్ధుడిని అక్కున చేర్చుకున్న వృద్ధాశ్రమం



వృద్ధుడిని ఆశ్రమానికి తీసుకొస్తున్న కాశయ్య

కురిచేడు: పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట లింగంగుంట్ల కాలనీలో అనాథగా ఉన్న ఓ వృద్ధుడిని మండలంలోని శ్రీ కరుణా వృద్ధాశ్రమం అక్కున చేర్చుకుంది. ఆశ్రమ డైరెక్టర్ ఎం.కాశయ్యకు సమాచారం అందడంతో లింగంగుంట్ల కాలనీకి వెళ్లి అతడిని తీసుకుని ఆశ్రమానికి చేర్చాడు. వృద్ధుని పేరు వెంకయ్య అని, గ్రామం అప్పాపురం అని, ఎవరూ లేని అనాథని కాశయ్య పేర్కొన్నాడు. వృద్ధుడికి ఆశ్రయం ఇచ్చిన కాశయ్యను పలువురు అభినందించారు.

అవకతవకలకు పాల్పడితే చర్యలు

- డ్వామా పీడీ జోసఫ్‌కుమార్

పెద్దారవీడు: ఉపాధి హామీ పథకంలో అవకతవకలకు పాల్పడితే చట్టపర చర్యలు తీసుకుంటామని డ్వామా పీడీ జోసఫ్‌కుమార్ అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 15వ విడత సామాజిక ప్రజావేదిక నిర్వహించారు. మండలంలో 19 పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంబంధించి సామాజిక తనిఖీ బృందం సభ్యులు క్షేత్రస్థాయిలో చేపట్టిన పనులపై ఆడిట్ నిర్వహించారు. ఏడాది కాలంలో 519 పనులకు రూ.20 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. ఆడిట్ బృంద సభ్యులు గ్రామాల్లో పర్యటించి పనులను పరిశీలించారు. రోజు వారి మస్టర్లలో కూలీల సంతకాలు లేవని, కొలతలు తేడా ఉన్నాయని, పనులకు సంబంధించిన ఫొటోలు చూపించలేదని, పొలాల్లో మొక్కలు కనిపించడం లేదని ఆడిట్ బృందం సభ్యులు గ్రామాల వారీగా నివేదికలు చదివి వినిపించారు. మద్దలకట్ట, సుంకేసుల పంచాయతీల టెక్నికల్ అసిస్టెంట్ అనిల్‌కుమార్‌రెడ్డి హాజరు కాకపోవడంతో పీడీ ఫోన్‌లో మాట్లాడారు. ఆతను నిర్లక్ష్యంగా సమాధానం చెప్పడంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీడీఓ జాన్‌సుందరం, ఇన్‌చార్జి ఏపీఓ మంత్రునాయక్, ఈసీలు, టీఏలు, ఫీల్డ్ అసిస్టెంట్లు ఆడిట్ బృంద సభ్యులు పాల్గొన్నారు.



పెద్దారవీడులో విచారిస్తున్న డ్వామా పీడీ జోషఫ్‌కుమార్

దేవుడి సొత్తు అపహరణ

తాళ్లూరు: మండలంలోని నాగంబొట్లపాలెం స్వయంబు లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సొత్తు అపహరణకు గురైంది. ఈ సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఆలయ కమిటీ సభ్యుల కథనం ప్రకారం.. గ్రామంలో వేంచేసి ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం స్వయంబు లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ఈ నెల 6వ తేదీన దొంగలు పడ్డారు. విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గంటలు, మైకు, రూ.45 వేల విలువ చేసే సీసీ కెమెరాలు, రూ.30 వేల నగదు వెరసి మొత్తం లక్ష రూపాయల విలువ చేసే సొమ్ము మాయమైంది. మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.